RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

సంపుటి - 01 సంచిక - 340 పేజీలు - 04 వెల - 05/- శనివారం 24 ఆగష్టు 2024

## కోల్ కతా హత్యాచార నిందితుడు సంజయ్ రాయ్ కి 14 రోజుల కస్టడీ.!



ఆంధ్ర ప్రగతి పశ్చిమ బెంగాల్ ఆగస్టు 23: కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజి ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్ పై హత్యాచారానికి పాల్పడిన సంజయ్ రాయ్ కి దిగువ కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించింది. ఈ కేసును సీబీఐ విచారిస్తుండగా, ఇప్పటివరకు సంజయ్ రాయ్ ఒక్కడినే అరెస్ట్ చేశారు. ఇవాళ సంజయ్ రాయ్ ని సెంట్రల్ కోల్ కతాలోని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. నేర తీవ్రత దృష్ట్యా కోర్టు వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ, కోర్టు వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్న నిరసనకారులు సంజయ్ రాయ్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిందితుడికి మరణశిక్ష విధించాలంటూ డిమాండ్ చేశారు.

# ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు.. ప్రతీ పేదవారికి సొంత ఇల్లు.!

-సీఎం చంద్రబాబు

-వచ్చే ఐదేళ్లలో ప్రతీ గ్రామంలో సీసీ రోడ్లు నిర్మిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

-అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం వానపల్లిలో గ్రామసభకు సీఎం హాజరయ్యారు.

-వానపల్లిలోని పళ్లాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.

-ఇల్లు లేని పేద ఉండకూడదని ప్రతి కుటుంబానికి గూడు కట్టిస్తామని హామీ ఇచ్చారు.



2లో

# స్వయంశక్తి పాలన తో స్వర్ణ పంచాయతీ..!

-రాష్ట్రానికి చంద్రబాబు పాలన అనుభవం అవసరం.

పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం కావాలి.

-సర్పంచులు, పంచాయతీ ప్రజలు కలిసి గ్రామాభివృద్ధికి నిర్ణయం తీసుకోవాలి.

-గ్రామాల్లో జరిగే పనులపై అందరిలో చైతన్యం రావాలి.

-గత ప్రభుత్వ హయాంలో నిధులకు లెక్కలే లేవు.

-భవిష్యత్తు అవసరాల కోసం పంచాయతీలకు భూముల అవసరం ఉంది.

-గత ప్రభుత్వ హయాంలో కోకొల్లలుగా భూ సమస్యలు

-త్వరలో గ్రామ సభల తరహాలోనే రెవెన్యూ సభలు.

-ప్రభుత్వ భూములు కబ్జా చేసే వారిపై కొత్తగా గూండా యాక్ట్ తెచ్చే యోచన చేస్తాం.

-మైసూరువారిపల్లె గ్రామసభలో పాల్గొని ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్.



2లో

## రెజ్లర్లకు భద్రత కల్పించండి.. ఢిల్లీ కోర్టు ఆదేశాలు.!



ఆంధ్ర ప్రగతి న్యూ ఢిల్లీ ఆగస్టు 23: భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోప ణలు అప్పట్లో పెద్ద సంచల నం రేకెత్తించిన విషయం తెలిసిందే. ఆయనకు వ్యతి రేకంగా మహిళా రెజ్లర్లు పెద్ద ఎత్తున ఆందోళనలు కూడా చేశారు. ఈ నేపథ్యంలో బ్రిజ్ భూషణ కు వ్యతిరేకంగా ఆందోళన చేసిన మహిళా రెజ్లర్‌కు వెంటనే భద్రతను పునరుద్ధరించాలని ఢిల్లీ కోర్టు నగర పోలీసులను ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన అడిషనల్ చీఫ్ జ్యుడీషి యల్ మేజిస్ట్రేట్ ప్రియాంక రాజ్‌పూత్ .. మహిళా రెజ్లర్ తన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయడానికి శుక్రవారం కోర్టుకు హాజరుకావాలని సూచించారు. ముగ్గురు రెజ్లర్లకు బుధవారం రాత్రి భద్రతను ఉపసంహరించుకున్నారని వారి తరఫున న్యాయవాది రెబెక్కా జాన్ పిటిషన్ దాఖలు చేయడంతో దీనిపై ఢిల్లీ హైకోర్టు గురువారం రోజున విచారణ చేపట్టింది. ఈ మేరకు అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ .. రెజ్లర్లకు భద్రతను ఉపసం హరించుకోవడానికి గల కారణాలపై శుక్రవారంలోగా వివరణాత్మక నివేదికను సమర్పించాలని పోలీసుల ను ఆదేశించారు.



2లో

## అబద్ధాలకు, అసత్యాలకు కేరాఫ్ అడ్రస్ జగన్‌రెడ్డి.!

-వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.

## స్కిల్ సర్వే మొక్కుబడిగా ఉండకూడదు.!

-అనవసరమైన ప్రశ్నలతో అపోహలకు గురిచేయొద్దు.!

-అంతిమంగా సర్వే లక్ష్యం యువతకు ఉద్యోగాల కల్పనే.

-నైపుణ్య గణనపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష.




ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 23: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య గణన సర్వే మొక్కుబడిగా కాకుండా అర్థవంతంగా చేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్ సర్వే నిర్వహణపై స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... స్కిల్ సెన్సస్ లో భాగంగా యువతకు చెందిన ఎడ్యుకేషన్, ఎంప్లాయ్ మెంట్, స్కిల్ ప్రొఫైల్స్ ను క్రోడీకరించి ప్రభుత్వమే ఒక ప్రత్యేక రెస్యూమ్ తయారు చేస్తుందని అన్నారు. ఈ ప్రొఫైల్స్ ను ప్రముఖ కంపెనీలకు నేరుగా యాక్సెస్ ఇస్తామని చెప్పారు. తద్వారా ఆయా కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న యువతను నేరుగా ఎంపిక చేసుకునే విధానం అందుబాటులోకి తీసుకస్తామని అన్నారు. ఎడ్యుకేషన్, స్కిల్ అప్ డేట్స్ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేయాలని సూచించారు. ఇదే సమయంలో యువత, ప్రజలను అపోహలకు గురిచేసే అనవసరమైన ప్రశ్నలు అడగవద్దని స్పష్టంచేశారు. స్కిల్ సెన్సస్ సర్వే అంతిమ లక్ష్యం యువతకు ఉద్యోగాల కల్పన మాత్రమేనని, ఆ దిశగా నైపుణ్య గణన జరగాలని అన్నారు.

మిగతా 2లో

## వైసీపీ తోటలో రాలుతున్న పువ్వులు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 23: కడప వైఎస్ ఫ్యామిలీకి కంచుకోట. ఎక్కడ ఎలా ఉన్నా కడపలో మాత్రం వైఎస్ ఫ్యామిలీదే హవా. వైఎస్సార్ మరణాంతరం వైఎస్ జగన్ సారథ్యంలోని వైసీపీ ఓ వెలుగు వెలిగింది. అలాంటి కంచుకోటలో కూటమి సత్తా చాటింది. మొన్నటి ఎన్నికల్లో జిల్లాలో పదిస్థానాలను కైవసం చేసుకునేంత పని చేసింది. కూటమి సునామీలో వైసీపీ కేవలం మూడు స్థానాలకు మాత్రమే పరిమితమైంది. జగన్ మినహా ఇద్దరు ఎమ్మెల్యేలు వైసీపీని ఎప్పుడు వీడుతారో తెలియని పరిస్థితి నెలకొంది. స్థానిక ప్రజా ప్రతినిధులు మేమూ వైసీపీని వీడుతామంటూ జగన్ ను బెదిరిస్తున్నారు.



స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం జగన్ ను బెదిరించే స్థాయికి చేరుకున్నారంటే..కడపలో వైసీపీకి డేంజర్ బెల్స్ మోగినట్టేనని అధినాయకత్వం గ్రహిస్తోంది. అందుకే జిల్లాలో పార్టీ ప్రక్షాళనకు తెరలేపింది. ఇప్పటికే కడప జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న సురేష్ బాబును తప్పించి తన మేనమామకు ఆ బాధ్యతలు అప్పగించారు జగన్. కడపలో ఊహించని స్థాయిలో వైసీపీకి ప్రతికూల ఫలితాలు రావడానికి షర్మిల కారణమని, అందుకే ఆమెకు కౌంటర్లు ఇచ్చేందుకు తన మేనమామను జగన్ రంగంలోకి దింపారు అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇక, కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ గా తన బావమరిది నరేన్ రామాంజనేయ రెడ్డిని నియమించేశారు జగన్. ఈ నరేన్ మరెవరో కాదు%ొ%రవీంద్రనాథ్ రెడ్డి కుమారుడు. వ్యాపారరంగంలో చురుగ్గా రాణిస్తున్న నరేన్ ను కమలాపురం ఇంచార్జ్ గా నియమించారు. సొంత జిల్లాలో జగన్ బంధువులకు పార్టీలో ప్రాధాన్యత ఇస్తుండటం చర్చనీయాంశం అవుతోంది. ఒకే ఇంట్లో ఒకేసారి ఇద్దరికి పార్టీ పదవులను కట్టబెట్టడం వెనక కారణం ఏంటనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతం పార్టీ పగ్గాలు ఎవరికి అప్పగించినా వాళ్లు ఎన్నాళ్లు ఉంటారో తెలియని పరిస్థితి. పార్టీ పదవులను ఇతరులకు కట్టబెట్టాక వారు రాజీనామా చేసి మరో పార్టీలో చేరితే కంచుకోటలో జగన్ ప్రతిష్ట మరింత మసకబారుతుంది. ఈ పరిస్థితి రాకుండా ఉండేందు కోసమే జగన్ తన బంధువులకు పార్టీ పదవులు అప్పగిస్తున్నారని అంటున్నారు. వీరి ద్వారా పార్టీని చక్కదిద్దాలని జగన్ భావిస్తున్నా.. ఈ ప్రయత్నాలు ఎంతమేరకు సక్సెస్ అవుతాయో చూడాలి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మసీదును ప్రారంభించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 23: ఎన్టీఆర్ కృష్ణా జిల్లా నూజివీడు బోరువంచ గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన మజీద్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు. అలాగే మైనార్టీ విద్యార్థులు చదువుకోవడానికి మదరసాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విదేశాలలో వెళ్లి చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందిస్తూ వారి చదువుకు సహకరిస్తుందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో రంజాన్ పండుగకు ప్రభుత్వం తరఫున కానుకలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అల్లా దయతో దేవుని పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావంతో ప్రతిరోజు నమాజ్ చేయడం వల్ల మనలోని చెడు ఆలోచనలు తొలిగిపోతాయన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండి ఐక్యతతో గ్రామాభివృద్ధిలో కూడా పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు మత పెద్దలు పాల్గొన్నారు.

# గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలి

ఆంధ్ర ప్రగతి సంజామల ఆగస్టు 23: అన్నదాత సుఖీభవ.రైతుల సహాయం కింద 20.000 వేల రూపాయలు వెంటనే అందించాలలి.
జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న సిపిఐ సీనియర్ నాయకుడు సంజీవులు పై నాయకులు మాట్లాడుతూ
గ్రామాలలో వ్యవసాయ కూలీలు వలసల నివారణకై ఉపాధి కల్పించే లక్ష్యంతో గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించడం జరిగింది.వ్యవసాయ కూలీలకు నిత్యం పనులు కల్పించే విధంగా 200 దినాలు పనులు కల్పించి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.ప్రభుత్వం నిర్వహించే గ్రామ కమిటీలలో రైతులకు అవకాశాలు



కల్పించి రైతుల సమస్యలు చర్చించి రైతులను బాగా స్వాములుగా చేర్చాలి గ్రామీణ జాతీయ ఉపాధిహామీ నిధులను పక్కదారి మళ్లించకుండా రైతులకు ఉపయోగించే విధంగా మార్పులు చేయాలి రాష్ట్రం కొరకు ప్రభుత్వం ప్రకటించిన విధంగా అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం కింద 20 వేల రూపాయలు తక్షణమే విడుదల చేసి రైతులను ఆదుకోవాలి ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నప్పటికీ రైతు సహాయం అందించకపోవడం రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఎట్టిదో అర్థమవుతుందని అన్నారు నంద్యాల జిల్లాలో నీరు నిలువ చేసుకోవడానికి ఆనకట్టలు చెరువులు కుంటలు లేక లక్షల టిఎంసిల లేరు వృధా అవుతున్నది రిజర్వాయర్లకు తగిన సామర్థ్యం ఉన్నప్పటికీ ఆనకట్టల నిర్మాణాలు సరిగా లేరందువల్ల నీరు నిలువ చేయలేక పోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి. సంపద సృష్టించే సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారుఅనంతరం సంజామల మండలంలోని పేరు సోమవారంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్ష కార్యదర్శులు అబ్రహం, గోపాల్ కృష్ణ, కమిటీ సభ్యులు చంటి, జ్ఞానప్ప, థామస్, జోసఫ్,మధు, వెంకటప్ప, యోహాను, కిషోర్,,లను ఎనుకోవడం జరిగింది

# ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు.. ప్రతీ పేదవారికి సొంత ఇల్లు.!

**ఆంధ్ర ప్రగతి అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆగస్టు 23 :**
'స్వర్ణ గ్రామపంచాయతీ' పేరుతో ప్రత్యేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్త పేట మండలం వానపల్లిలో సీఎం పర్యటించారు. ఈ క్రమంలో చంద్రబాబుకు ఉమ్మడి తూ.గో. జిల్లా నేతలు ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలో సీఎం వానపల్లిలోని పళ్లాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వానపల్లి గ్రామసభలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల్లో 'గ్రామ సభలు' పెట్టామని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వర్ణ వానపల్లి గ్రామసభకు హాజరై ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.
రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామసభలు పెట్టాని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ఏడాది నరేగా కింద రూ.4,500 కోట్ల పనులకు అనుమతి తీసుకున్నామని నరేగా కింద వంద రోజులు పని కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఈ పథకం కింద ఈ ఏడాది 84లక్షల కుటుంబాలకు పని దొరుకుతుందని సీఎం తెలిపారు. పేద ప్రజలకు న్యాయం జరిగే పాలనకు శ్రీకారం చుట్టామని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమని అన్నాకు. 2014-19 మధ్య గ్రామాభివృద్ధికి స్వర్ణయుగమని సీఎం చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాల మహిళలు ఇబ్బంది పడ్డారని వైఎస్సార్?సీపీ సభలకు వెళ్లినవారు బయటకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు.
గ్రామాభివృద్ధిలో సర్పంచి పాత్ర కీలకమని సీఎం తెలిపారు. వైఎస్సార్?సీపీ ప్రభుత్వంలో నరేగా నిధులు నేతల జేబుల్లోకి వెళ్లాయని అన్నారు. 2014-19 మధ్య 27,444 కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్లు వేశామని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. గ్రామాల్లోని పేదలకు ఇళ్లు కట్టించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఇళ్లకు విద్యుత్, సురక్షిత తాగునీరు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదని తెలిపారు. వైఎస్సార్?సీపీ భూతాన్ని పూర్తిగా భూ స్థాపితం చేస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి ఎలా కల్పించాలనే ఎప్పుడూ ఆలోచిస్తున్నానని ఇంతా 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.
సంపద సృష్టించి పేదలకు పంచుతా. ఈ విషయంలో రాజీ లేదు. గత ఐదేళ్లలో ఉద్యోగులు, పింఛనుదారులకు జీతం సరిగా వచ్చేది కాదు. పేదవాడికి రూ.15కే మూడుపూటలా భోజనం పెడుతున్నాం. నైపుణ్యం ఉంటేనే యువత ఆదాయం పెరుగుతుంది. చీడపీడల నివారణకు ఆధునిక సాంకేతిక పరికరాలు వచ్చాయి. ప్రస్తుతం 12 లక్షల ఎకరాల్లో ప్రకృతి సాధ్యం జరుగుతోంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వచ్చే పంటలు వేయాలి. పంటలకు ఎరువులు, పురుగుమందులు బాగా తగ్గించాలి.

# స్వయంశక్తి పాలన తో స్వర్ణ పంచాయతీ..!

ఆంధ్ర ప్రగతి అన్నమయ్య జిల్లా ఆగస్టు 23: 'మన గ్రామంలో ఏం చేసుకోవాలి.. ఏ పనులు పూర్తి కావాలి.. ఎలా పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకోవాలి? అనే ఆలోచన ఆయా గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి ఉండాలి. గ్రామ సభల్లో గ్రామానికి అవసరం అయ్యే పనుల మీద గ్రామస్తులంతా సమగ్రంగా చర్చించాలి. అంతా ఒక్కటిగా తీర్మానాలు చేసుకొని గ్రామ అభివృద్ధిని, ప్రగతికి ముందుకు నడిపించే చైతన్యం ఉన్నప్పుడే గ్రామాలు సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తాయ'ని ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. స్వర్ణ పంచాయతీలుగా మారి సంపన్న ఆర్థిక, అభివృద్ధి ప్రగతి సాధించేలా పటిష్టమైన ప్రణాళికను గ్రామస్తులే రూపొందించుకోవలసిన అవసరం ఉందని చెప్పారు. గ్రామ పంచాయతీ మొదటి పౌరుడు అయిన సర్పంచులకు విశిష్టమైన శక్తి, అధికారాలు ఉన్నాయని, దానిని సరైన రీతిలో ఉపయోగించుకుంటే ప్రతి గ్రామం రాలేగావ్ సిద్ధిగా మారుతుందని అభిలషించారు.
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,326 గ్రామపంచాయతీల్లో ఒకేసారి గ్రామ సభలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా పవన్ కళ్యాణ్ అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరువారి పల్లె గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. గ్రామ సభను మైసూరవారి పల్లె గ్రామ సర్పంచి శ్రీమతి కారుమంచి సంయుక్త ప్రారంభించి పంచాయతీ నిధులను, చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి వివరించారు.
అనంతరం పంచాయతీలో రూ.38.46 లక్షలతో చేయాల్సిన 43 రకాల పనులు గురించి



తీర్మానాలను చేశారు. గ్రామస్తులు ప్రత్యేకంగా మాట్లాడారు.
అనంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం ఎవరు పోటీలో నిలబడలేని, ప్రతికూల పరిస్థితులను ఎదిరించి ఓ ఆర్మీ జవాన్ భార్యగా శ్రీమతి కారుమంచి సంయుక్త గారు పోటీలో నిలవడమే కాకుండా గెలవడం ఆమె తెగువకు నిదర్శనం. ఆమె ధైర్యం నన్ను కదిలించింది. అందుకే గ్రామ సభను ఇక్కడ నిర్వహించాలని భావించాం. ఇంట్లో ఆడపిల్ల చదివితే ఆ ఇంటికి వెలుగు అంటారు. అదే ఆడ పిల్ల చదివితే దేశానికి కూడా వెలుగు.
పంచాయతీల నుంచే భారతదేశ రాష్ట్రపతిగా ఎదిగిన శ్రీమతి ద్రౌపది ముర్ము గారి ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం.
గ్రామ పంచాయతీల నుంచి బలమైన నాయకులు దేశానికి తయారవుతారు. అందుకే గ్రామాల నుంచి దేశభక్తి ఉప్పొంగాలనే ఉద్దేశంతో జాతీయ పండుగలను వైభవంగా జరిపేందుకు మేజర్, మైనర్ పంచాయతీలకు నిధులను భారీగా పెంచాం. అన్ని గ్రామాల్లో పండుగలా...
దేశంలోనూ ఎన్నడూ లేనట్లుగా నిర్వహించిన గ్రామ సభల్లో రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో కోటి మంది పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పండుగలా దీన్ని నిర్వహించాం. ఇక్కడ తీసుకున్న నిర్ణయాలు అంతే వేగంగా అమలు అయ్యేలా చూస్తాం. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో పాటు ప్రజాప్రతినిధులంతా సభల్లో పాల్గొని విజయవంతం చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని సచివాలయాలకు మహిళలు నిర్భయంగా వెళ్లేలా, మహిళా ఫ్రెండ్లీ వ్యవస్థను తీసుకొస్తాం. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.991 కోట్లను పంచాయతీల ఖాతాల్లో వేసిన తర్వాతే, ఏం పనులు చేయాలనే దానిపై సభలు నిర్వహిస్తున్నాం. ఆ డబ్బుతోనూ గ్రామాలకు అవసరం అయిన పనులు చేసుకునే వీలుంటుంది. ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామ్యాన్ని రక్షించిన యువతరం, మహిళలకు గొప్ప శక్తి ఉంది. వారు పుట్టిన గ్రామాలను, రాష్ట్రాన్ని, దేశాన్ని ప్రేమించాలి. వారు శక్తివంతులుగా, చైతన్యవంతులుగా మారితేనే మళ్లీ పంచాయతీలను పచ్చగా పరిఢవిల్లుతాయి. గొప్పగా మారతాయి" అన్నారు. గ్రామ సభలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, ఆరణి శ్రీనివాసులు, సర్పంచి శ్రీమతి కారుమంచి సంయుక్త, పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ శ్రీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ శ్రీమతి నైదియా దేవి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# స్కిల్ సర్వే మొక్కుబడిగా ఉండకూడదు.!

రాష్ట్రంలో ఉన్న పరిశ్రమల పెద్దలు, జాబ్ పోర్టల్స్ నిర్వాహకులతో మాట్లాడి మెరుగైన నైపుణ్య గణన కు సలహాలు తీసుకోవాలని చెప్పారు. నైపుణ్య గణన తరువాత యువతలో స్కిల్ డెవలప్ మెంట్ కు చర్యలు చేపడతామని తెలిపారు. యువత తమకు ఉద్యోగాలు దొరకడం లేదని యువత అంటున్నారు, ప్రఖ్యాత కంపెనీలు నైపుణ్యం ఉన్న యువత దొరకడం లేదు అని కంపెనీలు అంటున్నాయి, ఈ రెండు సమస్యలకు సమాధానం గా నైపుణ్య గణన జరగాలన్నారు. పరిశ్రమలు అవసరమైన నైపుణ్య శిక్షణ, యువతకు ఉద్యోగాల కల్పన..ఈ రెండు అంశాలే నైపుణ్య గణన అంతిమ లక్ష్యమని చెప్పారు. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పూర్తి స్థాయి ప్రణాళిక సిద్ధమైన తర్వాత మంగళగిరిలో పైలెట్ ప్రాజెక్టుగా స్కిల్ సెన్సస్ సర్వే చేపట్టాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు.స్కిల్ సెన్సస్ కోసం రూపొందించిన యాప్ లో పొందుపర్చిన అంశాలను అధికారులు వివరించారు. యాప్ లో పలు మార్పులు చెయ్యాలని లోకేష్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ఐటి శాఖ ముఖ్య కార్యదర్శి సౌరబ్ గౌర్, ఉన్నత విద్యశాఖ ఇన్చార్జి చైర్మన్ రామ్మోహన్ రావు, స్కిల్ డెవలప్ మెంట్ ఎండి గుమ్మళ గణేష్ కుమార్, నాక్ ఎడిజి కె.దినేష్ కుమార్, ఎపిసిఎఫ్ఎస్ఎస్ అధికారి వినయ్ తదితరులు పాల్గొన్నారు.న్యాయ వివాదాల్లేకుండా వర్సిటీల్లో పోస్టుల భర్తీకి చర్యలున్యాయపరమైన చిక్కులు తొలగించి రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఉన్నత విద్య శాఖ అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీల ర్యాంకింగ్స్ మెరుగుదలకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని మంత్రి లోకేష్ సూచించారు.

# అబద్ధాలకు, అసత్యాలకు కేరాఫ్ అడ్రస్ జగన్‌రెడ్డి.!

## -వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 23:
అబద్ధాలు జన్మ నక్షత్రంగా తప్పుడు ప్రచారాలు లక్ష్యంగా జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నాడు. విశాఖ అచ్యుతాపురం సెజ్ ప్రమాద ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు అన్ని విధాలా అండగా నిలబడితే నిస్సిగ్గుగా జగన్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నాడు. బాధితులకు అందుతున్న పరిహారంపై కూడా దిగజారి రాజకీయాలు చేస్తున్న జగన్‌రెడ్డిని ప్రజలు క్షమించరు. ప్రమాదంలో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ పరిహారం అందించి అన్నివిధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే ధర్నా చేస్తానని జగన్‌రెడ్డి ప్రకటించడం దేనికి సంకేతం? నష్టపోయిన ప్రజలకు లబ్ది చేకూర్చడం మీకు ఇష్టం లేదా? జగన్ అబద్ధాలకు అంతే లేకుండా పోతోంది. సంఘటన జరిగిన నిమిషాల వ్యవధిలోనే ప్రభుత్వ యంత్రాంగం, అంబులెన్స్‌లు వచ్చి వైద్యం అందిస్తే ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదని జగన్ ఏ విధంగా మాట్లాడతారు. మీ అబద్ధాలు నమ్మమని ముఖం మీద కొట్టి 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదు. ప్రజల్లో అపోహలు సృష్టించి రాజకీయ ప్రయోజనాల కోసం జగన్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారు. విశాఖ ఎల్జీ పాలిమర్స్‌లో ప్రమాదం జరిగినప్పుడు బాధితులందరికీ పరిహారం ఇచ్చి వైసీపీ ప్రభుత్వం ఆదుకుందని జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. ఎల్జీ పాలిమర్స్ ప్రమాద సమయంలో జగన్ ప్రకటించిన పరిహారం పూర్తి స్థాయిలో అందలేదు. దుర్ఘటన జరిగిన తరువాత 15 రోజుల వ్యవధిలో చనిపోయిన ముగ్గురికి రూ.1 లక్షతో పరిహారం సరిపెట్టిన విషయం వాస్తవం కాదా? ప్రమాదంలో నష్టపోయిన వారిని ఆదుకోవాలని నిరసన తెలియజేసిన 30 మందిపై గోపాలపట్నం స్టేషన్‌లో కేసు పెట్టింది జగన్‌రెడ్డి కాదా? వైసీపీ హయాంలో పరిహారాల కోసం రోడ్డెక్కని బాధితులెవరైనా ఉన్నారా? ద్విచక్ర వాహనాలపై రోగులను ఆసుపత్రులకు తీసుకెళ్లిన సంఘటనలు వైసీపీ హయాంలో కోకొల్లలు చోటు చేసుకున్నాయి.

## సుప్రీంకోర్టు విజ్ఞప్తితో సమ్మెను విరమించిన జూనియర్ డాక్టర్స్!

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు 23 :
సుప్రీంకోర్టు విజ్ఞప్తితో సమ్మెను ఎయిమ్స్ వైద్యులు ఈరోజు విరమించారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా, ప్రజాసేవా స్ఫూర్తితో డాక్టర్ల సమ్మెను విరమించినట్లు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆర్డీఏ) పేర్కొంది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనను విడుదల చేసింది. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై దారుణ లైంగిక దాడికి నిరసనగా ఎయిమ్స్ వైద్యులు సమ్మెబాట పట్టారు. అయితే ఈ కేసుపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో డాక్టర్లు సమ్మె విరమించి విధుల్లో చేరాలని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డీవై చంద్రచూడ్ గురువారం అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో 11 రోజుల సమ్మెను విరమిస్తున్నట్లు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఆర్‌డీఏ) తెలిపింది. కోర్టు చర్యను అభినందిస్తున్నామని, కోర్టు ఆదేశాలకు కట్టుబడి ఉండాలని నిర్ణయించినట్లు పేర్కొంది. పేషెంట్ కేర్ తమ మొదటి ప్రాధాన్యత అని వెల్లడించింది. కాగా, ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ సంఘటన, దేశవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సిబ్బంది భద్రతకు సంబంధించిన విస్తృత సమస్యను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టుకు ఎయిమ్స్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది. సుప్రీంకోర్టు అప్పీల్ మేరకు దేశ ప్రయోజనాల దృష్ట్యా, ప్రజాసేవా స్ఫూర్తితో 11 రోజుల సమ్మెను విరమించు కోవాలని నిర్ణయించినట్లు ప్రకటనలో పేర్కొంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 24 ఆగష్టు 2024

## గ్రామంలోని వనరులను చక్కగా
# సద్వినియోగం చేసుకోండి

**-ఉపాధి హామీ వేతన దారుల రోజువారీ రేటు పెరగాలి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 23:
గ్రామంలోని వనరులను చక్కగా సద్వినియోగం చేసుకొంటే ఆర్థికంగా ఎదగడానికి అవకాశం వుంటుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల మండలంలోని చాబోలు గ్రామంలో సర్పంచి కడియం మౌనిక అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున గ్రామసభలు ఏర్పాటు చేస్తోందన్నారు. కుటుంబ జీవనోపాధులు పెరిగి తద్వారా సమాజం, గ్రామాభివృద్ధికి చక్కటి ప్రణాళిక వేసుకోవాలన్నారు. గ్రామంలో మరింత మౌలిక సదుపాయాలు పెంచుకునేందుకు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ప్రభుత్వం ఇటీవల గ్రామ పంచాయతీలకు 16 కోట్ల 85 లక్షల రూపాయలను విడుదల చేసిందన్నారు. గ్రామానికి మంజూరైన నిధులతో పెండింగ్ లో వున్న పనులను చేసుకునే అవకాశం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం కింద



రోజువారి వేతన దారులకు ప్రభుత్వం 300 రూపాయలు ఇస్తుందని కొలతల ప్రకారం పని చేయగలిగితే మెటీరియల్ కాంపోనెంట్ కింద మన గ్రామానికి మరిన్ని నిధులు వస్తాయని ఆమె పేర్కొన్నారు. ఉపాధి హామీ కింద 87 రకాల వ్యక్తిగత, సామాజిక అవసరాల పనులు చేసుకోవచ్చన్నారు. గ్రామానికి సర్వీస్ రోడ్ కావాలని అడిగారని.... నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి గ్రామానికి రోడ్డు వేయిస్తానని కలెక్టర్ అన్నారు. స్మశాన వాటికకు రోడ్డు, గంగవరానికి సీసీ రోడ్డు కనెక్టివిటీ, కేసీ కెనాల్ బ్రిడ్జి మరమ్మతులు, దోబీ ఘాట్, సిసి రోడ్లు, డ్రైన్లు ప్రాధాన్యత క్రమంలో పనులు చేసేందుకు చర్యలు



తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో ప్రధానంగా గ్రామంలోని ఇళ్లకు విద్యుత్, తాగునీటి కనెక్షన్లు, మరుగుదొడ్డి సదుపాయం, వంట గ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు చర్చించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. అలాగే మురుగు కాలువలు, ఘన వ్యర్థాలు, అంతర్గత రహదారులు, గ్రామాల నుంచి మండల కేంద్రాల కు లింక్ రోడ్లు, ఇంకుడు గుంతలు, పంట కుంటల నిర్మాణం, ఉద్యానవన అభివృద్ధి, పశువుల పెంపకం తదితర అభివృద్ధి అంశాలపై చర్చించాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ రామచంద్రారెడ్డి, నంద్యాల ఆర్డీవో మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన పోలీసు కుటుంబాల
# సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ శాఖలో పనిచేస్తూ వివిధ కారణాల ద్వారా మరణించిన పోలీస్ వారి కుటుంబ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది.
ముందుగా పదిమంది కుటుంబాల సభ్యుల వివరాలు అడిగి తెలుసుకుని వారి యోగక్షేమాల గురించి విచారించి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీ సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.
అనంతరం ప్రభుత్వం నుండి వారికి ఇంతవరకు వచ్చిన బెనిఫిట్స్ వివరాలు మరియు ఇంకా రావలసిన బెనిఫిట్స్ వివరాలు త్వరగా అందించేలా చర్యలు తీసుకుంటానని వాటికి అవసరమైన ధ్రువపత్రాలు త్వరగా జిల్లా పోలీస్ కార్యాలయానికి అందజేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీసువారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ పోలీసు శాఖలో కొంతకాలం సేవలు అందిస్తూ అనుకోని వివిధ అనారోగ్య కారణాలవల్ల పోలీసు శాఖ 10 మందిని కోల్పోవడం మాకు కూడా చాలా బాధాకరమని, మీ కుటుంబంలో పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోతే ఆ కుటుంబ పరిస్థితి, వారి ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందో నేను అర్థం చేసుకోగలనని ఇప్పటికే ప్రభుత్వం నుండి మీకు రావలసిన బెనిఫిట్స్ కొన్ని అందించడం జరిగిందని మిగిలిన వాటిని త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. మీరు ఎవ్వరూ అధైర్య పడకుండా ఏదైనా సమస్య ఉంటే నేరుగా నన్ను కానీ పోలీస్ అధికారులను కానీ సంప్రదించవచ్చునని పోలీస్ శాఖ మీ కుటుంబాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని భరోసా కల్పించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె .ప్రవీణ్ కుమార్ ఏ ఏ ఓ నిజాముద్దీన్, సూపర్డెంట్ కవిత ,ఖాదర్ వలీ, ఎస్పీ సీసీ నాగరాజు పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్ ఎస్ యు జాతీయ మహాసభల లోగో విడుదల చేసిన ఏమ్మెల్యే మాధవి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:
సెప్టెంబర్ 13 14 15 తేదీలలో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ వేదికగా జరుగుతున్న రెవల్యూషనరీ విద్యార్థి సంఘం మొదటి జాతీయ మహాసభ ల లోగో ఆవిష్కరణ కార్యక్రమాన్ని కడప నగరంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి అధ్యక్షత జరిగింది ముఖ్య అతిథులుగా వచ్చిన కడప ఏమ్మెల్యే మాధవి,టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయిలో ప్రభుత్వ విద్య రంగ సమస్యల పరిష్కారం కోసం ఆర్ ఎస్ యు పని చేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే శ్రీ సిటీలో 15 పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకు ప్రతిష్టమైన నిర్ణయాలు తీసుకుని అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా ఆంధ్రప్రదేశ్




ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు అన్ని వర్గాలకు సమాన న్యాయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతుందన్నారు. డీఎస్సీ విడుదల ద్వారా ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వేల మంది అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆశ తీర్చబోతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము గత ఐదు సంవత్సరాలు కాలంలో అన్ని రంగాలు సర్వనాశనం అయినాయని అందుకనే గతంలో ఇక్కడ ఉన్న అనేక ఐటీ కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి అని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యంతో రాష్ట్రంలో ఐటీ కంపెనీలు వస్తున్నాయని భవిష్యత్తులో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు. సాంఘిక సంక్షేమ హాస్టల్లో నాణ్యమైన భోజనము ఏర్పాటు చేస్తున్నామని పెండింగ్లో ఉన్న మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం వచ్చి రెండు నెలల్లోనే కొంత విడుదల చేశామని మరికొంత తొందరలో విడుదల చేస్తామని తెలిపారు. జతల స్థాయిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే విద్యారంగం అభివృద్ధి చెందుతుందని వారన్నారు. కడప నగరం కొప్పర్తి పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి వేల మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యత నేను తీసుకుంటామని తెలిపారు. జాతీయ మహాసభలలో జాతీయస్థాయిలో అన్ని అంశాలను చర్చించి మంచి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రశాంత్, మహిళా విభాగం నాయకురాలు ఆఫిజున్ కడప నగర అధ్యక్షులు హరిబాబు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంశి రెడ్డి తిరుపతి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, కర్నూల్ జిల్లా అధ్యక్షులు మణికంఠ, రాజు, అన్వేష్, సురేంద్ర, రాజేష్, గుణశేఖర్, బాబు, యుగంధర్,పాల్గొన్నారు.



## ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు
# 153 వ జయంతి వేడుకలు

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23: నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రకాశం పంతులుగారి చిత్రపటానికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి పద్మజ మరియు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షే సాధికారిత అధికారి ముస్తాక్ అహమ్మద్ పాల్గొని పుష్పమా అలంకరణ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ టంగుటూరి ప్రసాద్ ప్రకాశం పంతులుగారు సిప్రిసిద్ధ స్వాతంత్ర సమరయోధులని, నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యారని, మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకీ ఎదురుగా గుండె నుంచి ఆంధ్ర కేసరి అని పేరు పొందారని ఆయన ఘనతను గూర్చి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా
# గ్రీవియన్స్ డే నిర్వహణ

-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.
-సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:
పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు ఈ రోజు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 10 పోలీసు సిబ్బంది వారి మ్యూచువల్ ట్రాన్సఫర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీ గారికి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ గారు సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియచేసినారు.

## గ్రామ స్వరాజ్యం సాధనకు
# గ్రామ సభలతో శ్రీకారం

-గ్రామ స్వరాజ్య కై ఆంధ్ర ప్రదేశ్ ముందడుగు.




ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఆగస్టు 23:
నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ళ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు పంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టవలసిన మౌలిక సదుపాయాల పనులు, నీటి సంరక్షణ మరియు వ్యవసాయ అనుబంధ పనుల గురించి గ్రామసభలో చర్చించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్వో మేడం పుష్ప కుమార్ విచ్చేశారు, తెదేపా శిరివెళ్ల ఇన్చార్జ్ యామ గుర్రప్ప మరియు జనసేన మండల కన్వీనర్ పసుల నరేంద్ర నేరుగా అధికారులతో మాట్లాడి విడుదలైన నిధుల గురించి మరియు గ్రామంలో చేపట్టాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరు ఇరువురు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని ప్రజలు గత ప్రభుత్వంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై కొంత అసహనం వ్యక్తం చేయగా సిరివెళ్ల తెదేపా ఇంచార్జ్ యామ గురప్ప గ్రామ ప్రజలతో చర్చించారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసీం, గ్రామ సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర, ఉపసర్పంచ్ ఇంతియాజ్ , బిసి ఫిదా హుస్సేన్, పెసరాయి చాంద్ బాషా, పఠాన్ ఇబ్రహీం, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఘనంగా టంగుటూరి ప్రకాశంపంతులు జన్మదిన వేడుకలు.

## -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:
ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి, ఆంధ్ర కేశరి కీ?శే?లు టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతిని పురస్కరించుకుని నంద్యాల జిల్లాపోలీసు కార్యాలయంలో జయంతి వేడుకలకు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా ఎస్పీ కీ.శే.లు టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు గారు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, దేశభక్తుడు, మేధావి, ప్రజాసేవకుడు, ధీరుడు, కార్యదక్షుడని 1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు పనిచేశారని తెలియజేశారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో సైమన్ కమీషను భారతీయులపై కాల్పులు జరపగా, మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెచూపి 'కాల్చ' మని ధైర్యంగా నిల్చి తెల్లదొరలను హడలెత్తించి "ఆంధ్రకేసరి" అని పేరు పొందిన మహానుభావుడు టంగుటూరి ప్రకాశం పంతులు. నేడు వారి "జయంతి" సందర్భంగా ఆ మహావీరుడి కి నమస్సుమాంజలు అర్పించుకుందామన్నారు.



కీ.శే.లు ప్రకాశం పంతులు గారు స్వాతంత్ర్య సమరయోధునిగా, న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, రచయితగా, సంపాదకీయునిగా, రాజనీతిజ్ఞునిగా విశేషంగా రాణించి ఆంధ్ర రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ఎనలేని కీర్తిని తీసుకువచ్చారన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రకాశం పంతులు గారు అందించిన సేవలుకు గుర్తుగా ఆయన స్వంత జిల్లా ఒంగోలును 1972లో ఆయన పేరుతో 'ప్రకాశం'గా నామకరణం చేసారన్నారు. పేద కుటుంబంలో పుట్టిన ప్రకాశం పంతులు గారు, ఎంతో కష్టపడి, వారాల అబ్బాయిగా ఉన్నత చదువులు చదివి, స్వశక్తితో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగారని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# విజిబుల్ పోలీసింగ్ ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా విస్తృతంగా వాహనం తనిఖీలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్,ఎల్ఫోర్స్మెంట్ లో భాగంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది. అంతేగాక చట్ట వ్యతిరేక కార్యకలాపాలలైన జూదం ,మట్కా మొదలగు వాటిపై కేసుల నమోదు చేయడం జరిగింది. నంద్యాల జిల్లాలో నాటు సారా ,అక్రమ మద్యం నివారించాలనే లక్ష్యంగా జిల్లాలోని సివిల్ పోలీసులు మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారి ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించి 07 కేసులు నమోదు చేసి 06 మందిని అరెస్టు చేయడంతో పాటు సుమారు 29.92 లీటర్ల అక్రమ మద్యాన్ని మరియు 28 లీటర్ల నాటు సారాయిని సీజ్ చేయడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన జూదం, మట్కా మొదలగు వాటిని నిర్మూలించాలని ప్రజల జీవితాలపై వీటి ప్రభావం పడకుండా ప్రజలు సుఖంగా జీవించాలని సదుద్దేశంతో జిల్లాలో పేకాట స్థావరాలపై దాడి చేసి 02 కేసులు నమోదు చేయడంతో పాటు 09 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 35,900/- రూపాయలను స్వాధీనం చేసుకోవడంతో పాటు మట్కా ఆడుతున్న ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుండి 74,230/- రూపాయలను తదుపరి చర్య నిమిత్తం సీజ్ చేయడం జరిగింది. విజిబుల్ పోలింగ్



ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించన వారిపై 417 కేసులు నమోదు చేసి వారి వద్ద నుండి 2,09,210/-రూపాయలను జరిమాన విధించడం జరిగింది.
మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారిని పట్టుకొని 23 కేసులు నమోదు చేయడం జరిగింది మరియు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 114 మంతిని కనుగొని వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది అంతేకాక వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తు ఫుట్ పాత్ మరియు రోడ్డుపై వాహనాలు పెట్టి క్రయవిక్రయాలు చేస్తున్న 50 మంది పై పెట్టి కేసులు నమోదు చేయడం జరిగింది.

# మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేయించాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:
నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అవినీతి తారస్థాయికి చేరిందని మంత్రి ఎన్ ఎం.డి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ జోక్యం చేసుకొని విచారణ జరిపించి కార్మికులకు తగిన న్యాయం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు,పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్, జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం,పట్టణ నాయకులు జైలాన్ డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని సిఐటియు కార్యాలయం నందు పట్టణ కమిటీ సమావేశం అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా 29 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారని వారికి గతంలో ప్రజాప్రతినిధుల సహకారంతో వారు ఎక్కడ పనిచేస్తున్నారు అర్థం కానీవీరిలో సీనియర్లు ఉన్న వారిని కాదని కేవలం 14 మంది కి మాత్రమే జీతాలు పెరగడంలో ఆంతర్యం అవినీతి జరిగిందని గతంలో సోషల్ మీడియాలో హల్చల్ చేసిన పట్టించుకోనా నాథుడే కరవయ్యారు అప్పుడే అడ్డుకట్ట వేసి ఉంటే నేటి పరిస్థితులు చెక్కబడేవని సాక్షాత్తు మంత్రి ఫరూక్ స్థలాన్ని కోర్టు పరిధిలో ఉండగానే లక్షల్లో చేతులు మారాయి అంటే కంప్యూటర్ ఆపరేటర్లు ఏ విధంగా చక్రం తిప్పుతున్నారో అర్థం చేసుకోవచ్చని ఇప్పటికైనా సీనియర్లుగా ఉన్న కార్మికులను జీతం పెంచే విషయంలో ప్రభుత్వ నిబంధన కనుగుణంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కంప్యూటర్ ఆపరేటర్లు ఏది అనుకుంటే అది చేస్తారని ఎవరికి ఎంత



పన్నువేయాలో ఎవరి దగ్గర నుండి ఎంత వసూలు చేయాలో వారికి బాగా తెలుసు అని పై స్థాయి అధికారులు కూడా కంప్యూటర్ ఆపరేటర్లు చెప్పిందే తడవుగా సంతకాలు చేసేస్తారని ఎలాంటి నియమ నిబంధనలు లేకున్నా పట్టించుకోరని, మున్సిపాలిటీలో వారు రోజుకో అవినీతి బయటపడుతున్న అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదని అదే అలసుగా కిందిస్థాయి అవినీతి అధికారులకు అలవాటు అయిపోయిందని , గతంలో చాలా అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఎంతమంది అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదని ఆఫీసులో ఉన్న ఆపరేటర్లకు అన్ని రకాల జీతాలు పెంచడమే పనిగా పెట్టుకుని వారి ద్వారా వచ్చింది వచ్చే అవినీతి సొమ్మును తీసుకునేవారని ఫీల్డ్ లో ఉన్న కార్మికులకు న్యాయం జరగలేదని ఇప్పటికైనా మరోసారి అవినీతి బట్టబయలు కాకముందుకే అధికారులు మున్సిపాలిటీ ప్రక్షాళన చేయాలని అర్హులైన కార్మికులకు న్యాయం జరిగేలా జీతాలు పెంచేలా చూడాలని కోరారు.

# గ్రామ స్వరాజ్యం సాధనకు గ్రామ సభలతో శ్రీకారం

## -గ్రామ స్వరాజ్ కై ఆంధ్రప్రదేశ్ ముందడుగు.

## -గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఆవిష్కారమయ్యేలా గ్రామ సభలు.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం ఆగస్టు 23:
చిత్రేనిపల్లె గ్రామసభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రుద్రవరం మండలం తాసిల్దార్ జీ.వీ మల్లికార్జున రావు, ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య. చిత్రేనిపల్లె గ్రామ సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, సచివాలయం సిబ్బంది, ప్రభుత్వ టీచర్లు, గ్రామ ప్రజల సమక్షంలో చిత్రేనిపల్లె, ముకుందాపురం గ్రామాల్లోని సమస్యల గురించి, అభివృద్ధి గురించి చర్చించి, 20 తీర్మానాలను ఆమోదించడం జరిగింది. గ్రామ సభ ద్వారా ఉపాధి హామీ పనులకు ఆమోదం తెలిపారు. 2023 -24 పంచాయతీరాజ్ శాఖ సంబంధించి నిధులు, అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది. అనంతరం మైలేరి మల్లయ్య మాట్లాడుతూ గౌరవ ఉపముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాలని నిర్ణయించారని, మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావడానికి తమ వంతు అందరు బాధ్యతగా పనిచేయాలని, పల్లెటూర్లో దేశానికి పట్టుకొమ్మలని, గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించాలని తెలియజేశారు. ప్రభుత్వ



ఉద్యోగస్తులకు గ్రామస్తులు కూడా సహకరించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. పవన్ కళ్యాణ్ సార్వత్రిక ఎలక్షన్లో ఏదైతే ప్రజలకు హామీ ఇచ్చారో ఈరోజు కూటమి ప్రభుత్వం తరపున వాటిని నెరవేస్తున్నారని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో గుండా పెద్ద నరసింహ, అంగా రామలింగం, దొడ్డి నరసయ్య, పగడాల సుబ్బారావు, మల్లికే చిన్నయ్య, జవాజి నడిపి మాధవ, గోపు సుబ్బారావు, నరేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయంసమృద్ధితో పంచాయతీలు కళకళలాడాలి.!

## -గ్రామాలకు ఆదాయం, అభివృద్ధి పెంచేలా ప్రణాళిక.

## -పంచాయతీల పునరుజ్జీవానికి నలుదిశలా విప్లవం.

## -పోలూరులో గ్రామసభ లో పాల్గొన్న టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.









ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 23:
ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చామని దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నామని టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు.

ఈ సందర్భంగా నంద్యాల మండలం పోలూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మండల స్పెషల్ ఆఫీసర్ డిఇఓ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. టిడిపి గ్రామ నాయకులు ఫయాజ్ కి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా గ్రామ సభలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించామని , గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలంతా కలిసి తీర్మానాలు చేశారని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులను గ్రామాల్లో చేయనున్నామన్నారు. దీనిద్వారా మొత్తం 9 కోట్ల పనిదినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించే బృహత్తర ప్రణాళిక అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈరోజు దేశంలో ఎన్నడూ లేనట్లుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేయాల్సిన పనులపై చర్చిచేందుకు మొత్తం 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించారని అందులో భాగంగానే ఈరోజు పోలూరులో నిర్వహించే గ్రామ సభలో పాల్గొనడం జరిగిందన్నారు . "దేశంలోనే పంచాయతీ వ్యవస్థను మొదలు పెట్టిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి మూడు దశాబ్దాలు దాటిందని . రెండో తరం సంస్కరణలతో పంచాయతీల నలుదిశల విప్లవం మన రాష్ట్రం నుంచే ఇప్పుడు మొదలు పెడుతున్నామని . గత మూడు దశాబ్దాలుగా పంచాయతీలకు జాతీయ పండుగల నిర్వహణకు మైనర్ పంచాయతీలకు రూ.100, మేజర్ పంచాయతీలకు రూ.250 ఇస్తూ వచ్చారని ఇప్పుడు మనం తీసుకొస్తున్న పంచాయతీ సంస్కరణల్లో భాగంగా మైనర్ పంచాయతీలకు రూ.10 వేలు, మేజర్ పంచాయతీలకు రూ.25 వేలు నిధులను పెంచి పంచాయతీలకు అండగా ఉంటామని భరోసాను ఇచ్చామన్నారు. అలాగే మన గ్రామాన్ని మనమే పరిపాలించుకుందాం
పంచాయతీ సంస్కరణలు కొనసాగింపులో భాగంగా పోలూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించుకోవడం జరిగిందని దీనిలో కొన్ని తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. మన గ్రామాలను మనమే పరిపాలించుకుందాం అనేలా వీటి నిర్వహణ ఉంటుందని భారతదేశపు మూలాలు, జీవం పల్లెల్లోనే ఉంటుందని మహాత్మా గాంధీ చెప్పారని. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్ర పంచాయతీలను స్వయంశక్తి పంచాయతీలుగా సాకారం చేసుకునేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. పంచాయతీలకు ఉండే అధికారాలను గ్రామాల అభివృద్ధికి ఉపయేపడేలా చేసి పూర్తి స్థాయిలో గ్రామాల ముఖ చిత్రం మార్చుకునేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు . అలాగే రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ సహకారంతో మనమందరం ముందుకు వెళ్లాలని, కూటమి ప్రభుత్వం పంచాయతీలకు సర్వ స్వతంత్రత తీసుకురావాలనే సంకల్పంతో పని చేస్తుందని . పంచాయతీలు వాటి కాళ్ల మీద అవే నిలబడి స్వయం సమృద్ధి సాధించేలా తయారు చేయాలనే పట్టుదలతో ఉన్నామన్నారు .రాష్ట్రాభివృద్ధిలోనే కాకుండా దేశాభివృద్ధిలోనూ రాష్ట్ర పంచాయతీలు కీలకంగా వ్యవహరించేలా తయారు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పైరెడ్డి జోజీ రెడ్డి ఏదుల జయ చంద్ర రెడ్డి ప్రతాప్ పైరెడ్డి ఆనంద రెడ్డి హుస్సేన్ బాషా పైరెడ్డి రాజా రెడ్డి రామిరెడ్డి దాఫెదర్ అబ్దుల్లా అలిఅక్బర్ , మహబూబ్ బాషా మరియు అధికారులు సచివాలయ సిబ్బంది టీడీపీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.